# కుందేటి

ప్రఫుల్ చాలా చక్కటి పేరు

అందుకే ప్రఫుల్‌కి మొదటినుంచీ గర్వం తన పేరంటే. కోటేశ్వర్రావ్, రామలింగేశ్వర్రావ్, ఆఖరికి నాగేశ్వర్రావ్ లాంటి పేర్లుగల వారిని చాలా హీనంగా చూసేవాడు. తమ పిల్లలకి వెంకట్, శ్రీనివాస్ ఇత్యాది పేర్లు పెట్టే ఆస్తికులంటే అతనికి మహా ఎగతాళి.

ప్రఫుల్‌కి మొదటినుంచి అతిశయం, అహంభావం జాస్తి. తనకేం తక్కువ? అన్నింటిలోనూ అధికుడే తను. లైఫ్ ఈజ్ వాట్ యు మేకిట్! అంచలంచలుగా పైకి వచ్చాడు. చిన్నప్పటి నుంచి చదువులో మహా పట్టుదల. మెరిట్‌తో బి, యల్ సీటు తెచ్చుకున్నాడు. బి. యి అవగానే తను సాధించింది చాలు, సాధించాల్సింది ఏమీలేదు అని అనిపించింది జీవితాన్ని అనుభవించాలి కూడా అనేది ఆరోజులలో ఆలోచన. ఇక కష్టపడటం ఆపి సుఖపడాలని రిలాక్సు కావటం మొదలు పెట్టాడు.

ప్రఫుల్ ఆలోచిస్తున్నాడు. ఎక్కడ తప్పటడుగు వేసాడో అర్థం అయినా అవనట్లుంది. నిన్న నిరంజన్ గాడు కనిపించాడు వాడు చిన్నప్పటి తన క్లాస్‌మేట్ పి యు సి లో బొటాబొటి మార్కులతో పాసయి బి ఏలో చేరాడు. బి ఏలో చేరిన వాడిని చూసి ఎంత జాలి పడే వాడో తను! మధ్య తరగతి కుటుంబీకులు చదువులో పైకిరాకపోతే మంచి ఉద్యోగం సంపాదించుకోలేకపోతే ఇంకేం చేసేట్లు అనుకొని తనకి తను చూసుకొని గర్వపడి అతన్ని చాలా కించ పరిచేవాడు

నిన్న మెజిస్టిక్‌లో సినిమా '36 చౌరంగి లేన్' చూసివస్తున్నాడు భార్యతో. ఉష అసలు ఆసినిమాకి రానంది. మేధావులు తీసి మేధావులు యాక్ట్ చేసినసినిమా చూడలేనంది వేళాకోళంగా. కాని తనే పంతం పట్టాడు. అలాంటి సినిమాలు ఇంటలెక్ట్‌ని పదును పెట్టాయన్నాడు. భార్యా భర్తలమధ్య ఇంటలెక్చువల్ కంపానియన్ షిప్ వుండాలన్నాడు. ఏమనిషి కయినా అందమేకాదు మేధ వుండాలన్నాడు. ఎప్పటిలా అతని వాగ్ధాటికి ఉష ముగ్ధురాలై తలపంకించి సినిమాకి బయలు దేరింది ఉష 'ఆక్రోశ్' చూసినా మరో 'మూండరమ్ పిరమ్' చూసినా అతనే కారణం.

సినిమా అయ్యాక ఇద్దరూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ పార్క్ చేసిన స్కూటర్ దగ్గరకు వస్తూంటే అప్పుడు కనిపించాడు వెధవ నిరంజన్. ప్రక్కకి వచ్చి బోయ్‌మని హారన్ మోగించేస్తున్నాడు. విసుగ్గా తల తిప్పాడు తను.

"ఒరేయ్ ప్రఫుల్ నేరా" అరచేతి మందాన గాగుల్స్ పెట్టుకొన్న అతన్ని గుర్తు పట్టలేక పోయాడు, స్కూటర్ ఫ్రెండ్సుగాని, కారు ఫ్రెండ్సు తక్కువ తనకి. ఎర్రగా ఈ ద్రబ్బ పడు ఎవరో గుర్తు రావటంలేదు. అతనే దిగి తనని భుజం పట్టుకోని కుదిపేయసాగాడు, తెల్లబోయి చూస్తోంది. బాగా మదించిన డబ్బున్న వాళ్ళబ్బాయిలాగా లేడు, డబ్బున్న మనిషిలా వున్నాడు అనుకుంది

"నీరూ ని రా ఇడియట్"

నిరంజనా ఈయన. ఆనాటి నీరూ తాజ్ మహల్‌లో కప్పులు కడగటం లేదేమో అని తను భావించిన వాడు ఇలా కారులో ... మొదట స్తబ్ధుగా అయిపోయింది,

నిరంజన్ ఇద్దర్నీ హోటల్‌కి లాక్కుపోయాడు, ఒకటే గలగలా మాట్లాడేస్తు ఉన్నాడు ఉష కుతూహలంగా ఇద్దర్నీ చూస్తోంది, ఏవిషయాన్నైనా అనర్గళంగా మాట్లాడే భర్త ఇలా మూగగా అయిపోవటం బాల్య స్నేహితుడిని చూసినపుడు ఎందుకు అయిపోయాడో అర్థంకాలేదు, సడన్‌గా ఇంత ఇన్ ఫీరియారిటీకాంప్లెక్స్ ఎందుకు వచ్చిందో ప్రఫుల్‌కి తెలుసు. ఎట్లాంటివాడు తనని ఇట్లా డామినేట్ చేసి మాట్లాడు తున్నాడు అని చిన్న బుచ్చుకొన్నాడు.

బి. ఏ కాగానే ఎలా చిన్న బిజినెస్ మొదలు పెట్టి ఎలా ఇంప్రూవ్ చేసుకొచ్చాడో చెప్తున్నాడు నిరంజన్. ఆ బిజినెస్ విషయంగానే అమెరికా వెళ్ళబోతున్నట్లు చెప్పాడు. అతని శరీరంలోని ప్రతి చిన్నపార్ట్ సెల్ఫ్ కాన్ఫిడెన్సుతో, సెల్ఫ్ ఎష్యూరెన్సుతో, ఆపైన డబ్బు ఇచ్చిన ఆనందంతో తుళ్ళి తుళ్ళి పడుతున్నాడు.

మీరు,మీరు అంటూ నిరంజన్‌తో ఎంతో మీక్‌గా మాట్లాడుతున్న తనంటే తనకే జాలివేసింది ప్రఫుల్‌కి. మనిషి తనని తను ఎట్లా క్యారీ చేసుకోవాలో చెప్పే తను ఇట్లా మిజరబుల్‌గా ఫెయిల్ అయ్యాడేమిటి?

ఎక్కడో హైదరాబాదు తాజ్‌మహల్ హోటల్లో కప్పులుకడుగుతాడు అని తను అనుకొన్న నిరంజన్ ఇపుడు బెంగుళూరులో టాప్‌క్లాస్ డిన్నర్ గురించి, కమర్షియల్ స్టేట్‌లో ప్రవహిస్తున్న అరిస్టోక్రసీ గురించి తప్ప మాటలాడడంలేదు,

ఇంటికి వచ్చిన ప్రఫుల్‌కు తన మీద తనకే చికాకు వేసింది. వాడు జీవితంలో పైకి వస్తే తను జలసీ ఫీలవుతున్నాడా? కాదు తనని పోల్చు కుంటున్నాడు! విద్యార్థి దశలో విద్యాస్పర్థ ఎంత మంచిదో అలాగే ఇంకో మెట్టుపైన వున్న వాళ్ళతో పోల్చుకోవటం జెలసీ కాదంటాడు తను, ఏ మనిషి అయినా కృషి చేసి ఆపై ఓస్థాయికి, లేదా ఇంకాపైకి వెళ్ళగలగటం మంచిదేగా అని తనవాదం. క్రిందవాళ్ళతో పోల్చుకుని తృప్తిపడటం డిఫీటెడ్ మెంటాలిటి అనేది ప్రఫుల్




స్ట్రాంగ్ ఒపీనియన్. ఉషకి ఆరోజు భర్త ఎందుకు అంత మదన పడుతున్నాడో అర్థం కాలేదు.

మగవాడి గుండెకు మార్గం కడుపులోంచి అని తెలుసు కాబట్టి ఉష మరుసటి రోజు అతన్ని సంతోష పెట్టాలని కొత్తగా నేర్చుకొన్న వంటలు నాలుగు చేసింది. చాలా చక్కగా కుదిరాయి రోజూ ఒకటే రకం భోజనం ఇష్టంవుండదు సుబ్రహ్మణ్యంకి. అందుకే సాధ్యమైనంత వెరైటీగా చేస్తుంది తను

“ఎప్పుడూ వంటకేనా! చదువుకొన్న దాన్ని ఏదైనా ఉద్యోగంలో ప్రవేశించి చక్కని భవిష్యత్తు ఏర్పరచుకోవాలని

## యాగం

నా శోకం శ్లోకాలుగా పలికిన
వేదనా 'వేద' ఘోషలో
నిరంతర భావనాజ్యంతో
జ్వలిస్తున్న గుండె,
హోమాగ్ని గుండం-
కాలమంతా కాలిపోయి
కారు మేఘాలవుతున్నా
'ఫలశృతి' కలగని
బ్రతుకు యాగానికి
"హోత"గా "బ్రహ్మ"గా
నన్ను నేనే ప్రతిష్ఠించుకుని
నిర్వాణపు నిర్వచనానికై
అనుక్షణం
అకుంఠిత యజ్ఞం!

—గణేష్ బాబు

ఎందుకు వుండదు నీకు? పిల్లలు కూడా పెరిగిపోయారు ఏదైనా సాధించాలి అనే ఆలోచన రాదా నీకు?" అంటూ మండి పడ్డాడు ప్రఫుల్ బోంచేస్తూ ఒక్కసారిగా చిన్నబోయింది ఉష. ముత్యాల్లాంటి ఇద్దరు పిల్లలు, గార్డెన్ సిటీలో ఉద్యోగం. హాయి అయిన జీవితం- ఎందుకు ఇలా భర్త అసంతృప్తితో ఎగిరి పడుతున్నాడో అర్థం కాలేదు ఉషకి ప్రఫుల్‌కి ఆలోచనలతో తల పగిలి పోతోంది. నిన్నటికి నిన్న నిరంజన్, ఈ రోజు వెంకోజీ తనని నలిపేస్తున్నారు. కానీ వాళ్ళ తప్పేముంది! ఇంజనీరింగ్ చదివేరోజులలో వెంకోజీని పేరు బాగో లేదని ఎంత ఏడిపించేవాడు?! ఈనాడు సెమినార్‌లో కలిసాడు తనని బి ఇ. అయిపోయాక తను ఉద్యోగంలో చేరితే అతను ఎమ్ ఇ డాక్టరేట్ కూడా చేసాడట. చాలా మంచి జాబ్‌లో వున్నాడు. లోన్ తీసుకొని ఇల్లు కట్టుకొన్నాడు. కారు కూడా కొన్నాడట

అందరూ వాళ్లు ఎన్నుకొన్న మార్గంలో చాలా వృద్ధిలోకి వచ్చారు. తను బి. ఇ. పూర్తి చేసి మహా సాధించేసానని ఉద్యోగంలో చేరి చేతులు దులుపుకున్నాడు. తను మెటీరియలిస్ట్ ఏంగిల్‌లో ఆలోచిస్తున్నాడని తెలుసు జీవితానికి అది అవసరమేగా? మామ్ ఎంత మంచి రచయిత్రో అంత బిజినెస్ మాన్ కూడా కదూ!

ఒక రచయిత అన్నట్టు భూత, వర్తమాన భవిష్యత్తులను విడదీయరాని విధంగా ఒక్కటిగా చేసుకొని పారుతున్న కాల ప్రవాహంలో ముందుకు ఈదాలన్నది తను మరచిపోయాడు.

దీనికి కారణం సుపీరియారిటీ కాంప్లెక్స్. అంతా సాధించేను అన్న అతిశయమే తన లెతర్జీకి పీటవేసింది.

ఛ ఛ అంటూ జుట్టు పీక్కున్నాడు ప్రఫుల్.

కాలాతీతం కాలేదని అతనికి ఉష మాత్రమే చెప్పగలుగుతుంది. *